మంత్రికి ఘన స్వాగతం

మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే

మరికల్, జూన్ 10 : రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక మొదటిసారి మంగళవారం జిల్లాకు వచ్చిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి మరికల్ మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ఘన స్వాగతం పలికారు. అంతకుముందు ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం మంత్రికి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు పోటాపోటీగా శాలువా, పూలమాలతో సన్మానించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్సీ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

మక్తల్/మరికల్, జూన్ 10 : అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన చికిత్స చేసుకునేందుకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి నివాస గృహంలో మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం పెద్దకడుమూరు గ్రామానికి చెందిన వెంకట్‌రాములు గౌడ్‌కు సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్సీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ఎల్లప్పుడూ గుండె ధైర్యంతో ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చూడాలనదే కేసీఆర్ తత్వమని, కేసీఆర్ చూపిన బాటలో నడుస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉండేందుకు కృషి చేస్తాన ని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మరికల్ మండలం పుసల్‌పాడ్ గ్రామానికి చెందిన పారిజాత అనారోగ్యంతో దవాఖానలో చికిత్స చేసుకొని మంగళవారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి పారిజాత భర్త రాఘవులకు రూ.19,500 సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే పర్ణికారెడ్డి


కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్, జూన్ 10 : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 200మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్‌రావు, తాసీల్దార్ అమరేంద్రకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ సలీం పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జూన్ 10 : నీరుపేదలకు ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలతోపాటు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ రామ్‌కోటి, ఎంపీడీవో కొండన్న, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ధన్వాడ సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రాం రెడ్డి, డైరెక్టర్ రాజు, నాయకులు సూర్యమోహన్‌రెడ్డి, వీరన్న, హరీశ్‌కుమార్, రామకృష్ణ, రామన్‌గౌడ్, కృష్ణయ్య, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

యూరియా వాడకం తగ్గించాలి

- పాలెం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సైదులు

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

జడ్చర్ల(మిడ్జిల్), జూన్ 10 : రైతులు తాము సాగుచేసిన పంటచేలకు యూరియాను తగ్గించాలని పాలెం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సైదులు రైతులకు సూచించారు. వానకాలం సీజన్ ప్రారంభమవుతుండడంతో రైతులకు పంటలసాగుపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా మంగళవారం మిడ్జిల్ మండలం దోనూరు గ్రామ రైతు వేదికలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వానకాలంలో రైతులు వేసే పంటల సాగు, చీడపీడలు, ఎరువుల వాడకం, సేంద్రియ వ్యవసాయంపై, పచ్చి రొట్ట ఎరువుల వాడకంపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తము పండించే పంటలకు యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. హార్టికల్చర్ అధికారి మహేందర్ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై డ్రిప్పు, మామిడితోటల పెంపకం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే పశువైద్యాధికారి శివరాజ్ మాట్లాడుతూ పశువులు రోగాల బారిన పడకుండా చూసుకోవాలని, పాడిపశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని అవి ఆరోగ్యంగా ఉంటేనే పాడి పెరుగుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి, డాక్టర్. దివ్య, ఏవో సిద్దార్థ, పశువైద్యాధికారి శివరాజ్, ఎల్‌డీఎం భాస్కర్, ఏఈవో గౌస్‌పాషా, శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా దోనూరు అనన్యరెడ్డి

బాధ్యతలు చేపడుతున్న అనన్యరెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 10 : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్స్ 2023 పరీక్షలో ఆల్ ఇండియా 3వ ర్యాంకు సాధించిన మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్యరెడ్డి మహారాష్ట్ర నాందేడ్ జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనన్యరెడ్డి స్వగ్రామం మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలంలోని దోనూరు. ఆమె తల్లిదండ్రులు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో ప్రస్తుతం నివా సం ఉంటున్నారు.

బహిరంగ ప్రకటన
తేది: 10-06-2025
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు రాపల్లి వీరస్వామి తండ్రి వీరమల్లు, ఇం.నెం.1-7-93/5A, పోలీస్‌లైన్, మోనప్పగుట్ట, మహబూబ్‌నగర్ టౌన్ గాలి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలము మరియు గ్రామ శివారులోగల భూమి సర్వే నం.282లో గల ప్లాట్ల నెంబర్లు 63, 64 మరియు 65 మొత్తం విస్తీర్ణం 600 చ.గ. ప్లాట్లుకు సంబంధించిన యజమానురాలు కీ॥శే॥ వెంకటమ్మ భర్త వీరమల్లు గారికి ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.806/1998 గలదు. ఇప్పుడు నా క్లయింటు వద్ద లభ్యముగా లేదు. ఇట్టి విషయమై తగు చర్య నిమిత్తం సంబంధిత పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా Missing Certificate ఇచ్చియున్నారు. కావున తెలియజేయునది ఏమనగా, ఇట్టి ప్లాట్ల పై ఎవరికైన వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలు, తదితరములు ఏమైనా అభ్యంతరాలు, హక్కులు, క్లెయిములు ఉన్న యెడల క్రింది చిరునామాలో (7) రోజులలో తమ అభ్యంతరాలను, హక్కులను తగు దస్తావేజులతో సంప్రదించగలరు. మరియు ఎవరికైన అట్టి దస్తావేజు దొరికినచో క్రింది చిరునామాలో ఇవ్వగలరు. భవిష్యత్తులో వచ్చు ఏదేని న్యాయపరమైన చిక్కులు, వివాదాలు నివారించుటకు ఇట్టి బహిరంగా ప్రకటన జారీ చేయునైనది.
పై కనబరిచిన ప్లాట్లు యొక్క హద్దులు:- తూర్పు : ప్లాట్ నెం.66 & 68, **పడమర:** 25 ఫీట్ల రోడ్, **ఉత్తరము:** 33ఫీట్ల రోడ్, **దక్షిణము:** ప్లాటు నెం.62.
శంకర్ నారాయణ ఝువార్, MBA, LLB., న్యాయవాది, చంద్రా గార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి జడ్చర్ల - 509 301, మహబూబ్‌నగర్ జిల్లా. ఫోన్ నెం. 98495 73451

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Tatiparthy కి చెందిన Uduthyavath Tejya S/o Balya, aged 56 years, Occ: Business, R/o H.No.2-137, Pada thanda, Tatiparthy, Kothur, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Smt. Uduthyavath Bujji W/o Uduthyavath Tejya, aged 54 years, Occ: House hold, R/o H.No.2-137, Pada thanda, Tatiparthy, Kothur, Bhoothpur Mandal, Mahabubnagar Dist. **Co Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తుపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:-
All that the part & parcel of residential house plot No.216, in sy.no.332, 334, 335, 346, 347, 347/AA, 348/C, 349/C, 350, 351, 352, 359, 359/1, 359/2, 360 & 361, extent 400 Sq.yards, "Land Mark city" situated within the limits of Amisthapur Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** 60ft. Road, **West:** Land of others, **North:** Plot No.215, **South:** Plot No.217.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

రోగులకు మెరుగైన సేవలు అందించాలి


నారాయణపేట టౌన్ : వైద్య సేవలపై ఆరా తీస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 10 : జిల్లా దవాఖానలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. మంగళవారం అప్పక్‌పల్లి వద్ద మెడికల్ కళాశాల భవనంలో కొనసాగుతున్న జిల్లా దవాఖానను ఆమె సందర్శించి జనరల్ వార్డు, ఇన్ పేషంట్, ఔట్ పేషంట్ వార్డులకు వెళ్లి అక్కడ రోగులకు అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఐసీటీసీ, ఫార్మసీ, రిజిస్ట్రేషన్, ఎక్స్‌రే, సీటీస్కాన్, ప్రసూతి, చిన్నపిల్లల విభాగాలను పరిశీలించారు. మెడికల్ కళాశాల భవనంలోకి దవాఖాను తరలించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంత మంది వైద్య సేవలు పొందారని కలెక్టర్ అడగగా 2వేల మందికి పైగా వైద్యసేవలు పొందినట్లు సిబ్బంది తెలిపారు. అదే విధంగా దవాఖాన వెనక భాగంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ భూమి చదును పనులు, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు.

పిల్లల నమోదుకు చర్యలు తీసుకోవాలి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు తగిన చర్యలు తీసుకోవాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని పాఠశాలల్లో వంట చెరుకు బదులు ఎల్పీజీ సీలిండర్లు వాడేలా ఏర్పాటు చేసుకోని, నాణ్యతతో కూడిన బియ్యం వాడాలన్నారు. కిచెన్ షెడ్, స్టోర్‌రూంలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో గోవిందరాజులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జూన్ 10 : ప్రజల భూ సమస్యలను పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మధ్వార్, చిత్తనూర్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ఆమె పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాంకోటి, డీటీ బీబీ హజ్రా, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది విజయ్‌కుమార్, విష్ణు, రవి, శివ, రమేశ్, చరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మాగనూరు, జూన్ 10 : మాగనూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని మాగనూరు ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమ స్యలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శుల కష్టాలను గుర్తించి పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నర్సింహారెడ్డి, తిమ్మప్ప, బి. నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మరికల్, జూన్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో మనోరంజనీ అన్నారు. మంగళవారం ఎమ్మార్సీ భవనంలో మధ్యాహ్న భోజన కార్మికులకు, స్కావెంజర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలన్నారు. వంటగది, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నాగరత్నమ్మ పాల్గొన్నారు.

పూసల్‌పాడ్‌లో చిరుత సంచారం

మరికల్, జూన్ 10 : మరికల్ మండలంలోని పూసల్‌పాడ్ సంజీవ కొండ వద్ద నిచ్చెన గట్టుపై మంగళవారం చిరుతపులి సంచరించింది. దీంతో గ్రామస్తులు తమ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. గతంలో ఈ గుట్టపై చిరుత సంచరించి అనేక ముగజీవులను హతమార్చిందని గ్రామస్తులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి చిరుతను పట్టుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై అటవీశాఖ బీట్‌ధికారి మల్లేశ్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారులకు విషయం తెలిపినట్లు ఆయన తెలిపారు. వారి ఆదేశాల మేరకు బోను ఏర్పాటు చేస్తామన్నారు.

అధికారుల తనిఖీ

భూత్పూర్, జూన్ 10 : పట్టణ కేంద్రంలోని శ్రీనివాస ట్రేడర్స్ దుకాణాన్ని ఆకస్మికంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా దుకాణానికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించారు. ముఖ్యంగా షాపునకు సంబంధించి లైసన్స్, స్టాక్ వివరాలు, డెలివరీ ఛాలన్స్, ప్రిన్సిపల్ సర్టిఫికేట్స్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్సై రందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

మక్తల్, జూన్ 10 : ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేవిధంగా అవగాహన తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్ని కమిషనర్ బలరాం నాయక్ అన్నారు. మంగళవారం మక్తల్ మున్సిపాలిటీలోని పదవ వార్డు అంబేద్కర్ నగర్‌లో పట్టణ ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వియోగించ రాదని అంశంపై ప్రజలకు ఇల్లును తిరుగుతూ అవగాహన కల్పించారు.

బాల కార్మికులకు పునరావాసం

- కలెక్టర్ విజయేందిరబోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 10 : బాలికార్మికులను గుర్తించి పునరావాసం కల్పించేందుకు కార్మికశాఖ, పోలీసు సంబంధిత శాఖలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విజయేందిరబోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మికులు, కౌమార దశ బాల కార్మికులపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా లో పోలీసు, కార్మిక, బాలల సంరక్ష ణా అధికారి, ఎన్‌జీవోలు ఇతర శాఖలతో టీ మ్‌లు ఏ ర్పాటు చేసి బాల కార్మికులను గుర్తించేందుకు తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం పీఎం ధర్తి ఆబా జన్ జాతీయ గ్రాం ఉత్కర్ష్ అభియాన్‌పై కలెక్టర్ సమీక్షించారు. గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి పీ ఎం ధర్తి ఆబాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అన్నారు. ఈ నెల 15 నుంచి 30 వరకు పీఎం ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇందిర సౌర గిరి జల వికాసంపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ విజయేందిరబోయి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట' కార్యక్రమంపై సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు.

జిల్లాలో నేడు ఎస్సీ కమిషన్ పర్యటన

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు ఈ నెల 12న బుధవారం జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. బుధవా రం ఉదయం 10.30గంటలకు భూ సమస్య లు, అత్యాచార కేసులు, బాధితులకు పరిహా రం, శిక్షలు, పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.మధ్యాహ్నం 3.00గంటలకు డీసీసీ బ్యాంక్ సమీక్ష నిర్వహించి సాయం త్రం 4.30గంటలకు పోలేపల్లి సెజ్‌ను సందర్శిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

'అమ్మమాట అంగన్‌వాడీ బాట'ను విజయవంతం చేయాలి

అదనపు కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సీడీపీవోలు

నారాయణపేట టౌన్, జూన్ 10 : జిల్లాలో అమ్మమాట అంగన్‌వాడీ బాటను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ప్లిలలను ప్రీస్కూల్ నమోదుకు ర్యాలీలు నిర్వహించాలని, ప్రైవేట్ ప్రీస్కూల్ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రీస్కూల్ సామగ్రిని ప్రదర్శించాలన్నాలని, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలతో సెల్ఫీలు తీసుకోవాలన్నారు. బుధవారం ఎగ్ బిర్యానీ మెనూను అనుసరించాలని పేర్కొన్నారు. కొత్త పిల్లల నమోదు కోసం ప్రీస్కూల్ పిల్లల గృహ సందర్శన చేయాలని, బాలలకు కేంద్రాల్లో స్నేహపూర్వక వాతావరణం కల్పించాలన్నారు. విధిగా కేంద్రాలకు పంపించే తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

13న దోస్త్ రెండో దశ సీట్ల కేటాయింపు

- సీట్లు పొందిన విద్యార్థులు 18వ తేదీ లోపు రిపోర్ట్ చేయాలి
- ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్

కౌన్సెలింగ్, వలంటరీ హెల్ప్‌లైన్ సెంటర్ సేవలపై వివరిస్తున్న ప్రిన్సిపాల్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 10 : ఇంటర్మీడియట్ పాస్సై డిగ్రీ చదవాలనుకునే విద్యార్థినులకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అటానమస్ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎంతో అనువైన విద్యా నిలయమని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో బీఏ, బీకాం, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీకాం బీఎఫ్ఎస్ఐ, బీఎస్సీ ఫార్మా మెడిటెక్(సెక్టార్ స్కిల్) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. రెండో విడతలో ఈనెల 13వ తేదీ సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. కళాశాలలో సీట్ పొందిన వారు మహబూబ్‌నగర్ బస్టాండ్, జిల్లా ప్రధాన స్టేడియం మైదానం సమీపంలోని కళాశాలలో సంప్రదించాలని కోరారు. సీట్లు పొందిన వారు ఈనెల 18వ తేదీలోపు రిపోర్ట్ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మంగళవారం కళాశాలలో అధ్యాపకులు, దోస్త్ సమన్వయకర్త, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రెండు విడుతల్లో రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థినులు మూడో విడుతకు దోస్త్‌లో తమ ఆధార్ కార్డును ఫోన్ నెంబర్‌కు లింక్ చేసుకొని నిర్దేశిత వెబ్‌సైట్‌లో గానీ, మోబైల్ యాప్‌లో గానీ లాగిన్ కాగానే దోస్త్ ఐడీ, పిన్ నెంబర్ వస్తుందన్నారు. వీటిని ఉపయోగించి దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. కళాశాలలో సీటు వస్తే సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకోవాలన్నారు. అన్ని ఒరిజినల్ డ్రువపత్రాలు చూపించి వారు అక్కడ అడిగిన సర్టిఫికెట్స్ అందజేసి ఫీజు చెల్లించాలన్నారు. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో వలంటరీ హెల్ప్‌లైన్ సెంటర్ ఉం దని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థులు కళలపై ఆసక్తిని పెంచుకోవాలి

కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, నాయకులు

భూత్పూర్, జూన్ 10 : విద్యార్థులు చదువుతోపాటు కళలపై ఆసక్తిని పెంచుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో మంగళవారం సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. చాలా మంది విద్యార్థులు చదువులో సతమతమవుతూ ఇబ్బంది పడు తుంటారు. చదువు రానప్పుడు కళలపై దృష్టి సారిస్తే జీవితంలో ఉన్నత వ్యక్తులుగా ఎదిగే అవకాశం ఉందన్నారు. క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్, ఒక్కపాటతో అంతర్జాతీయ స్థాయిలో ఊపుతున్న రామురాథోడ్ ఇలా ఎంతో మంది కళల ద్వారా వారున్నారని ఆయన పేర్కొన్నారు. పిల్లల ప్రతిభను గుర్తించేందుకు పాఠశాల కరస్పాండెంట్ నర్సింహులు వేసవి శిక్షణా శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల ఇష్టాలను గుర్తించి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, సాధిక్, నవీన్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, మల్లేశ్ పాల్గొన్నారు.

రోడ్లపై చెత్తపారవేస్తే జరిమానా

- మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి


ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

జడ్చర్ల టౌన్, జూన్ 10 : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై చెత్తను పారవేస్తే జరిమానా విధించనున్నట్లు జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో ఒక మార్చ–అభివృద్ధికి మలుపు అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ, 21వ వార్డుల్లో తడి,పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతిరోజూ 25 టన్నుల చెత్త సేకరిసున్నట్లు చెప్పారు. తడిచెత్త, పొడి చెత్త పై మహిళ సంఘాలు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎవరైనా రోడ్లపై చెత్తను పారవేస్తే రూ. 500నుంచి రూ. 5వేలు వరకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. తడి,పొడి చెత్త వేరు చేసి చెత్తబండిలలో వేయాలని సూచిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత 17వ వార్డులో డ్రైనేజీ పనులను పరిశీలించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు రమేశ్, చైతన్యగౌడ్, నాయకులు నర్సింహులు,